విస్తరిస్తున్న నకిరేకల్ పట్టణం

- 2011 లెక్కల ప్రకారం 29,126 మంది జనాభా
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్న మున్సిపల్ పాలకవర్గం
- చురుగ్గా రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు


నకిరేకల్ పట్టణ వ్యూ

నకిరేకల్ : మూడు జాతీయ రహదారుల కూడలిగా ఉన్న నకిరేకల్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. రెండున్నరేళ్ల క్రితమే నకిరేకల్ మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన విషయం విదితమే. నకిరేకల్ పట్టణాన్ని తాకుతూ 65 నంబర్ జాతీయ రహదారితోపాటు 365 నంబర్ సిరాంఛ, 565 నంబర్ రేణికుంట జాతీయ రహదారులు వెళుతున్నాయి. దీంతో నకిరేకల్ పట్టణం రోజురోజుకు మరింత విస్తరిస్తోంది. పట్టణంలో 12 ఏళ్ల క్రితం వరకు 30 వేల జనాభా మాత్రమే ఉండేది. మున్సిపాలిటీగా మారడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. నకిరేకల్ మున్సిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం 29,126 మంది జనాభా ఉండగా మొత్తం 20 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 20,170 మంది ఉన్నారు . మున్సిపాలిటీ లెక్కల ప్రకారం ప్రస్తుతం 8675 నివాస గృహాలకు ఇంటి పన్ను చెల్లిస్తున్నారు. నకిరేకల్‌లో రూ.26 కోట్లతో ప్రధాన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్నాయి. మరో వైపు మూసీ, తిప్పర్తి, మార్కెట్ రోడ్లు త్వరలో విస్తరణ కానున్నాయి. పాఠశాలలు, కళాశాలలు అందుబాటులో ఉండడంతో తమ పిల్లల చదువుల కోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి నకిరేకల్ పట్టణానికి ఎంతో మంది వలస వస్తున్నారు. వ్యాపారం కూడా బాగా సాగుతుండడతో ఎంతో మందికి ఉపాధి లభిస్తోంది.

గృహ నిర్మాణానికి రుణాలు..

పట్టణం చుట్టూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేయడంతో ధరలు గతం కంటే రెట్టింపు పలుకుతున్నాయి. ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆయా బ్యాంకులు గృహ నిర్మాణానికి రుణ సదుపాయం కల్పించడంతో ప్లాట్లు కొనాలన్న ఉత్సాహం కనిపిస్తోంది. పట్టణంలోని డాక్టర్స్, వీటీ కాలనీల్లో పదేళ్ల క్రితం గజం ధర రూ.5 నుంచి 10 వేల లోపే పలకగా నేడు రూ.20 నుంచి 25 వేలపైనే పలుకుతోంది. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషిచేస్తోంది.

పార్కులు ఏర్పాటు చేయాలి



నకిరేకల్‌లో మంచి వాతావరణం తలపించేలా అభివృద్ధి జరగాలి. కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ముందు సెట్ బ్యాక్‌తో నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలి. పార్కులు ఏర్పాటు చేయాలి. డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపర్చాలి.

– రాపోలు రఘునందన్, ప్రముఖ డాక్టర్, డాక్టర్స్ కాలనీ, నకిరేకల్

మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం



మున్సిపాలిటీ పాలకవర్గం సహకారంతో నకిరేకల్ పట్టణ ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. పల్లెల నుంచి నకిరేకల్‌కు పిల్లల చదువుల కోసం ప్రజలు వస్తుండడంతో జనాభా పెరుగుతోంది. నూతన లేఅవుట్లపై కూడా దృష్టి పెట్టాం. మున్సిపాలిటీ అనుమతుల ప్రకారం లేఅవుట్లు చేసి ప్లాట్లు విక్రయించాలి.

– బాలాజీ, మున్సిపల్ కమిషనర్, నకిరేకల్

బీఆర్‌ఎస్‌తోనే ఉచిత విద్యుత్ సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, కాంగ్రెస్‌తోగానీ మరే ఇతర పార్టీలతోగాని సాధ్యం కాదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి గెలిపిస్తే రైతులకు రోజుకు 3 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేస్తుందన్నారు. అంతేకాకుండా రైతులకు రైతు బంధు కూడా అందించదన్నారు. 60 ఏళ్లు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ రైతులు సంక్షేమాన్ని పట్టించుకోకుండా పరిపాలన కొనసాగించిందని, నేడు బీఆర్‌ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, సర్పంచ్‌లు పందుల మారయ్య, కంచి జ్యోతి, జనిగల మహేశ్వరిసైదులు, ఎంపీటీసీలు పోలగోని విజయలక్ష్మిసైదులు, వంటెపాక వెంకటమ్మవెంకన్న, బొల్గూరి లింగయ్య, నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల జెడ్పీ హైస్కూల్‌లో 1998–99 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలకు స్పీకర్ బాక్స్, డ్రమ్స్ సెట్‌ను బహూకరించారు. పూర్వ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, మోహన్‌రెడ్డి, కిషన్‌రావు, లక్ష్మారెడ్డి, చంద్రయ్య, మీనారెడ్డి, యోగిబాబు, వేణుగోపాల్, రామలింగం, పూర్వ విద్యార్థులు సంద్ర నగేష్, సరస్వతి, నర్సింహ, కృష్ణయ్య, శంకర్, వెంకట్‌రెడ్డి, రూపేష్, యాదగిరి, పరశురాం, దామోదర్, నాగలక్ష్మి, సైదులు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

భవనం కేటాయించాలని వినతి

మునుగోడు : మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రానికి గ్రామ పంచాయతీ ఆవరణలో ఓ గది కేటాయించాలని కోరుతూ ఉప కేంద్రం ఏఎన్‌ఎం ధనమ్మతోపాటు ఆశ కార్యకర్తలు సోమవారం సర్పంచ్ మిర్యాల వెంకన్నకు వినతి పత్రం అందించారు. ఆరోగ్య ఉప కేంద్రానికి భవనం లేకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చెట్ల కింద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి వస్తోందని అన్నారు. స్పందించిన సర్పంచ్.. త్వరలో ఉప కేంద్రం భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

నల్లగొండ టౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం సిద్ధం కావాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తుమ్మల వీరారెడ్డి, యరగాని నాగన్న, పల్లా దేవేందర్‌రెడ్డి, బొంగరాల నర్సింహ, రవీందర్, అంబటి సోమన్న, రామస్వామి చినపాక లక్ష్మీనారాయణ,. నగేష్, వెంకటేశ్వర్లు, సయీద్, వెంకన్న, సత్తయ్య, నగేష్, లింగస్వామి పాల్గొన్నారు.

ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం


కొనసాగుతున్న పనులు

మునుగోడు : మునుగోడు–నల్లగొండ ప్రధాన రోడ్డు పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో కురిసిన వర్షాలకు మునుగోడు పెద్ద చెరువు నిండి అలుగు పోసి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డు మరమ్మతు నిధుల కోసం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా డిసెంబర్ మాసంలో రూ.కోటి 20 లక్షల నిధులు మంజూరు చేసింది. ఆ పనులు చేసేందుకు టెండర్ పిలువగా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. తిరిగి మే మాసంలో టెండర్ పిలువగా ఓ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడు. నెల రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి గుంతలమయంగా ఉన్న రోడ్డును జేసీబీ తో చదును చేయిస్తున్నాడు.

క్లుప్తంగా

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : వాసవి వనితా క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్‌లో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాల సతీష్, అధ్యక్షురాలు కందగట్ల శ్వేత, కార్యదర్శి వాడకట్టు రాధిక, కోశాధికారి కందగట్ల భవాని, కోటగిరి రమ తదితరులు ఉన్నారు.

ఆస్ట్రేలియాలో మంత్రి జన్మదిన వేడుకలు


వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా యూత్ సభ్యులు

నల్లగొండ రూరల్ : ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్నులో బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా యూత్ అధ్యక్షుడు వినయ్‌సన్నిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, సాయిరామ్, విక్రమ్, సతీష్, ఉదయ్, సూర్యరావు, వినోద్, శణ్ముక్, సురేష్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన

నల్లగొండ టౌన్ : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా నాయకులు సోమవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. పేద ప్రజలు నేడు ఒక్క పూట కూడా కడుపునిండా భోజనం చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, అరుణ, అనురాధ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం


హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న చైర్మన్

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 38వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సోమవారం మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆయా కాలనీల ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. వార్డుల్లోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ సమి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ


వస్తువులు అందజేస్తున్న సత్యసాయి భజన మండలి సభ్యులు

చిట్యాల : పట్టణంలోని తొమ్మిదవ వార్డులో మెదడుకు సంబంధించి వ్యాధితో బాధపడుతున్న సామ పద్మమ్మకు, ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న ఎండీ.యాకూబ్‌బీకి సత్యసాయి సేవా సంస్థ భజన మండలి సభ్యులు సమకూర్చిన నిత్యావసర వస్తువులను సోమవారం ఆ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు మేడిశెట్టి రూప్సీ, జ్యోతి, అంజయ్య పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన


రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్‌

రామగిరి(నల్లగొండ) : 'నాణ్యతా లోపంతో రోడ్డు నిర్మాణం' అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారులు స్పందించారు. పంచాయతీ రాజ్ డీఈ నాగయ్య ఏఈ రాములుతో కలిసి సోమవారం తిప్పర్తి మండలంలోని రాయిని గూడెం– జొన్నలగడ్డల గూడెం రోడ్డును పరిశీలించారు. రోడ్డును పూర్తిగా తీసేసి నిబంధలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన రోడ్డు మళ్లీ వేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వారివెంట రాయినిగూడెం సర్పంచ్ మైనం నాగయ్య, ఉప సర్పంచ్ బొంత రాములు ఉన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : పట్టణంలోని ఎనమిదో వార్డులో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన కుక్కల నవనీతామోహన్ సోమవారం నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అమరోజు మదన్, కుక్కల శ్రీను, పిడుగు శ్రీకాంత్ రెడ్డి, కడారి సత్యనారాయణ, బాకి నాగరాజు, జిట్ట సాయి, బోడ దినేష్‌లతో మరో వందమంది వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కౌన్సిలర్ జిట్ట పద్మబోందయ్య, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, పొన్నం లక్ష్మయ్య, చంద్రకాంత్, భిక్షం రెడ్డి, శేఖర్, దాసరి నర్సింహ, ప్రవీణ్ పాల్గొన్నారు.

పెరుమాళ్ల కుమారికి సన్మానం


కుమారిని సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : నంది అవార్డు గ్రహీత పెరుమాళ్ల కుమారిని సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెరుమాళ్ల కుమారి కరోనా సమయంలో పేదలకు, అనాథలకు, వృద్ధులకు చేయూతనిచ్చి ఆదుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి ప్రభాకర్, కత్తుల షణ్ముఖ్‌కుమార్, కొంపెల్లి భిక్షపతి, కత్తుల జగన్, గాదె లింగస్వామి, రంగపురి యాదయ్య, మాతంగి లింగస్వామి, పెరిక అంజయ్య, కట్టెల శివకుమార్, కొండేటి నరేష్, కత్తుల సందీప్, సన్నీ కొండల్, గంట సుమన్, వెంకన్న, రమేష్,బన్నీ, సాయి కిరణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

నల్లగొండ టౌన్ : తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు వారం రోజులుగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్షలు సోమవారం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్, ఎల్లయ్య, హనీఫ్, యాదగిరి, పూలమ్మ, లింగయ్య, నాగయ్య, ఇస్మాయిల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెడికల్ క్యాంపు

మర్రిగూడ : లేబర్ కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నల్ల యాదయ్య కోరారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్యాంపులో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సర్పంచే పారిశుద్ధ్య కార్మికుడై..


ట్రాక్టర్ నడుపుతున్న సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి

కేతేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో వీధుల వెంట ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. ఈనేపథ్యంలో మండలంలోని ఇనుపాముల సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి సోమవారం స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ దినసరి కూలీల సాయంతో గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఆహ్వానం

మర్రిగూడ : ఓపెన్ స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందేందుకు ఆసక్తిగల వారు ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మర్రిగూడ ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ దొడ్డి సుందరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుముతో ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు స్టడీ సెంటర్‌లో లేదా 9440927542 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. మధ్యలో విద్యను ఆపేసినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శివుడికి ప్రత్యేక పూజలు


ఆషాఢ మాసం అమావాస్య సందర్భంగా సోమవారం రాత్రి పానగల్ ఛాయా సోమేశ్వరాయంలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.

పద్మ సాగర్‌కు బంగారు నంది ప్రతిభారత్న అవార్డు

మిర్యాలగూడ టౌన్ : అంతర్జాతీయ ఫాదర్స్‌డే సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీసీఎస్ వల్లూరి గ్రూప్స్ ఫౌండర్ వీఆర్ శ్రీనివాస్‌రాజు ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వాహకులను ఘనంగా సత్కరించింది. ఇందులో భాగంగా జీసీఎస్ వల్లూరి గ్రూప్స్ పట్టణానికి చెందిన వీపీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఉబ్బపల్లి పద్మసాగర్‌కు బంగారు నంది ప్రతిభా రత్న నేషనల్ అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు కోదండరామ్, టీఎస్‌పీహెచ్‌సీఎల్ చైర్మన్ డాక్టర్ లైమన్‌బాబు, హ్యూమన్‌రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులపై వివక్ష తగదు


మునుగోడు : కార్మికులకు అన్నదానం చేస్తున్న ముచ్చపోతుల శ్రీనివాస్


నకిరేకల్ : సమ్మెలో మాట్లాడుతున్న పాలడుగు నాగార్జున

నకిరేకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వానికి వివక్ష తగదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున అన్నారు. నకిరేకల్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యుడు వంటిపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, వంటిపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, వంటిపాక నాగార్జున, గ్రామ పంచాయతీ కార్మికులు సైదులు, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, లక్ష్మమ్మ, యశోద తదితరులు ఉన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో 12 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీజేపీ కన్వీనర్ నకిరేకంటి మొగులయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీను గౌడ్ సంఘీభావం తెలిపారు.

చిట్యాల : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిర్వహించనున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడిలో జీపీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు పిలుపునిచ్చారు. చిట్యాలలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ జీపీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ లింగయ్య, మహంకాళి బాలమ్మ, మల్లమ్మ, యాదయ్య, భిక్షం, గణేశ్, రాములు, యాదయ్య, స్వామి పాల్గొన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో జీపీ కార్మికుల సమ్మెకు ఆ గ్రామ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్, దళిత శక్తి ప్రోగ్రాం గ్రామ అధ్యక్షుడు మేడి రాజేష్ మద్దతు తెలిపారు.

కేతేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్మికులకు సోమవారం ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎడ్ల విజయ్, సునీత, సుదర్శన్ నవీన్, శివ, రాజు కార్మికులు జి.ఆశీర్వాదం, కోటయ్య, ఎం.సైదులు, జ్యోతి, దిలీప్, తానేష్, శోభ, గుర్వమ్మ, నరేందర్, జానయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజాపోరాట సమితి(పీఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో సోమవారం ఆయన పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి శ్రీనివాస్, ఊట్కూరి సైదులు, రేకల రవి, మహేశ్వరం ఆంజనేయులు, పసుల కృష్ణ, కోనేటి యాదగిరి, దడిపెల్లి నర్సింహ తదితరులు ఉన్నారు.

కార్మికులకు అన్నదానం

మునుగోడు : సమ్మె చేస్తున్న మండలంలోని పంచాయతీ కార్మికులకు మాజీ వార్డు సభ్యుడు ముచ్చపోతుల శ్రీనివాస్ సోమవారం అన్నదానం చేశాడు. దీక్షలో కూర్చుని కార్మికులకు మద్దతు పలికాడు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, పంచాయతీ కార్మికులు రెడ్డిమల్ల యాదగిరి, పందుల నర్సింహ, అచ్చమ్మ, పెంటయ్య, అరుణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదల వెంకటేశం, ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, నరసింహ, నాగార్జున, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


నాంపల్లిలో భిక్షాటన చేస్తున్న జీపీ కార్మికులు

పంచాయతీ కార్మికుల భిక్షాటన

నాంపల్లి : సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటమ్మ, రామస్వామి, రవితేజ, పార్వతమ్మ, సులోచన, గణేశ్, ఎల్లమ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది. వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, మంజుల, రాములు, రమేష్, ముత్తమ్మ, సునీత, పద్మ, పోచమ్మ, శ్రీను, యాదమ్మ, రాములమ్మ, నర్సింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢ మాసం ముగింపు వేడుకలు


ప్రకాశం బజార్‌లో రోలును పూజించి గోరింటాకు నూరుతున్న మహిళలు


నీలగిరి కాలనీలో..

నల్లగొండ టూటౌన్ : ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు కాలనీల్లో మహిళలు గోరింటాకు ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రకాశం బజారులోని మహిళలు ఒకేచోట చేరి రంగురంగుల చీరలు ధరించి గోరింటాకు కొమ్మ తెచ్చి పసుపు, కుంకుమ, పూలతో రోలును అలంకరించారు. అనంతరం హరితా హోటల్ యజమాని శారద తోటి మహిళలకు వాయినాలు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని నీలగిరి కాలనీలో స్థానిక మహిళలు గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒకేచోట చేరి గోరింటాకు మొక్కలు నాటారు. చేతులకు గోరింటాకు పెట్టుకొని సందడి చేశారు.

అసత్య ప్రచారం తగదు

మర్రిగూడ : రాష్ట్రంలో టీడీపీ అధికారం కోల్పోయి 19 సంవత్సరాలు అవుతున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబుపై బీఆర్‌ఎస్ మంత్రులు, నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం దండగ అని అన్నారని చంద్రబాబుపై బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమల వెంకటయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, పుప్పల యాదయ్య, నెట్టు శ్రీకాంత్, కాసర్ల అంజయ్య, సత్యనారాయణరెడ్డి, చిన్న, శ్రీరాములు, యాదగిరిచారి, మునగాల శ్రీనివాస్‌రావు, భూపతి, యాద య్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ సోమవారం రూ.10,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు సందినేని వెంకటేశ్వర్లు, కందికంటి జానయ్య, వెంకన్న, అంజయ్య, వెంకన్న, ప్రభాకర్, యాదగిరి, రాజశేఖర్, శంకర్, జానయ్య, యూసుఫ్, మాజీద్, సతీష్, పాల్గొన్నారు.

స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

నకిరేకల్ మున్సిపాలిటీలోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారి వెంట పగిలిన మిషన్ భగీరథ పైపులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యూసుఫ్, సతీష్ ఉన్నారు.


విరాళం అందజేస్తున్న దైద రవీందర్